క్లుప్తంగా

పర్యావరణాన్ని పరిరక్షించాలి

• ఎంపీపీ కల్యాణి



పూసపాటిరేగలో మొక్క నాటుతున్న ఎంపీపీ కల్యాణి, తదితరులు

పూసపాటిరేగ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీపీ మహంతి కల్యాణి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొక్కలు నాటడం వల్ల పరిశ్రమల కాలుష్యం తగ్గుతుందని చెప్పారు. ఎంపీడీఓ రామారావు మాట్లాడుతూ, ఒక్కో సచివాలయం పరిధిలో అటవీశాఖ ద్వారా 75 మొక్కలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇ.భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, ఏపీఓ బి. రత్నమాల, పీఏసీఎస్ అధ్యక్షుడు మహంతి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయడంలోనే సంతృప్తి



పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న లోకనాథ్ గణపతి

విజయనగరం ఫోర్ట్: పేదలకు పట్టెడన్నం పెట్టడంలోనే సంతృప్తి ఉందని వ్యాపారవేత్త లోకనాథ్ గణపతి అన్నారు. మంగళవారం స్థానిక కణపాక అగురవీధిలో మారుతీస్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో 100 మంది పేదలకు బియ్యం, గోధమనూక, నూనె పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు గుత్తురు చంద్రశేఖర్, రామమోహనరావు, అప్పలస్వామి, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ కృష్ణంరాజు లేని లోటు పూడ్చలేనిది

• ఏఐటీయూసీ నేతలు



కృష్ణంరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంఘ నాయకులు

విజయనగరం : కామ్రేడ్ వి.కృష్ణంరాజు లేని లోటు కార్మిక లోకానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, ఏఐటీయూసీ నాయకులు బుగత అశోక్, ఎస్. రంగరాజు, జలగడుగుల కామేశ్ అన్నారు. కృష్ణంరాజు వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

జాతిపితకు వినతి



గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

విజయనగరం పూల్‌బాగ్: కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎ. జగన్‌మోహన్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వం బుద్ధి మార్చాలని కోరుతూ మంగళవారం స్థానిక ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ వద్దగల గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీఎంసీ నగర కార్యదర్శి భాస్కరరావు, నాయకులు కుమారి, రామా, ఈశ్వరమ్మ, పైడిరాజు, శ్రీను, రాధా, నాగలక్ష్మి, కృష్ణమ్మ, అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పూర్ణాహుతి



యాగశాలలో పూర్ణాహుతి జరిపిస్తున్న అర్చకులు

నెల్లిమర్ల రూరల్: పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామస్వామి దేవస్థానంలోని యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పుష్యమి నక్షత్రాన్ని పురస్కరించుకుని యాగశాలలో గడిచిన నెల రోజుల పాటు అర్చకులు సుందరకాండ హవనాన్ని జరిపించారు. ఈ నేపథ్యంలో యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించి, వెండి మంటపం వద్ద సీతారామస్వామి కల్యాణ మహోత్సవాన్ని వేడుకగా జరిపించారు. కార్యక్రమంలో అర్చకులు నరసింహాచార్యులు, కిరణ్‌కుమార్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మది నిండుగా జెండా పండగ

ఎందరో మహనీయుల ప్రాణ త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా జీవితం. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మువ్వన్నెల జెండా వాడవాడలా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జెండాలు ఆవిష్కరించారు. ఎమ్మెల్యేలు కోలగట్ల వీరభద్రస్వామి, బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు, మేయర్ విజయలక్ష్మి, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ భావన, అధికారులు ఎస్పీ దీపిక, అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, పీటీసీ ప్రిన్సిపాల్ ఆనంద్‌బాబు, ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ రాహుల్‌దేవ్ శర్మ, డీఎంహెచ్ఓ భాస్కరరావు, తదితరులు జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవం విశిష్టతను వివరించారు. అలాగే ప్రతిభ కనబరిచిన పలువురు ఉద్యోగులను సత్కరించారు.

– విజయనగరం/ నెల్లిమర్ల నెట్‌వర్క్



విజయనగరం: జాతీయ జెండాను ఎగురవేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



భోగాపురం: తహసీల్దార్ కార్యాలయలం ఆవరణలో జెండా అవిష్కరించిన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



విజయనగరం అర్బన్: సత్కారం పొందిన వారితో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి, డైరెక్టర్ డాక్టర్ శశిభూషణరావు



నెల్లిమర్ల రూరల్: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు, తదితరులు



విజయనగరం క్రైమ్: జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ ఎం.దీపిక



డెంకాడ: ఏపీఎస్పీ బెటాలియన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కమాండెంట్ రాహుల్‌దేవ్‌శర్మ, తదితరులు



విజయనగరం క్రైమ్: జిల్లా పోలీసు కార్యాలయం వద్ద జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్



విజయనగరం: స్వాతంత్ర్య వేడుకల్లో నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, కమిషనర్, తదితరులు



విజయనగరం క్రైమ్: జాతీయపతాకానికి సెల్యూట్ చేస్తున్న పీటీసీ ప్రిన్సిపాల్ ఆనందబాబు



విజయనగరం ఫోర్ట్: కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు



విజయనగరం: నార్త్‌జోన్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం



విజయనగరం ఫోర్ట్: డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ప్రిన్సిపాల్ పద్మశ్రీ, సూపరింటెండెంట్ అప్పలనాయుడు



విజయనగరం ఫోర్ట్: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న విద్యుత్‌శాఖ ఎస్ఈ లక్ష్మణరావు



విజయనగరం ఫోర్ట్: డీసీఎంఎస్ కార్యాలయంలో సెల్యూట్ చేస్తున్న డీసీఎంఎస్ చైర్‌పర్సన్ అవనాపు భావన



విజయనగరం: దక్షిణవీధిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు అవనాపు విజయ్



విజయనగరం: జాతీయ జెండాను ఎగురవేసిన మైత్రీ మీడియా డైరెక్టర్ అవనాపు విక్రమ్



విజయనగరం అర్బన్: జెండా ఆవిష్కరిస్తున్న ఎన్జీఓ ప్రతినిధులు




భోగాపురం: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు



పూసపాటిరేగ: మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ మహంతి కల్యాణి, తదితరులు

ఉత్తమ ఉద్యోగులకు సేవా పురస్కారాలు

భోగాపురం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ శాఖలలో పనిచేసే అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మంగళవారం అవార్డులు అందజేశారు. నందిగాం సర్పంచ్ గరే మురళీమోహనరావు, ఏఓ దాసరి బంగారయ్య, డిప్యూటీ తహసీల్దార్ ఎస్. శ్రీనివాసరావు, వీఆర్వోలు కాశీశ్వరరావు, వాగ్దేవి, ఎస్. సురేష్, ఉపాధ్యాయులు ఎం. సూర్యనారాయణ, సనపల రమణ, ఎస్. మాధవి, బీపీ దుర్గాప్రసాద్, బి. గౌరీశంకర్, టి. వెంకటరమణ, ముని రాము, ఐసీడీఎస్ నుంచి శాంతిలత, సచివాలయ సిబ్బంది షేక్ మదీనావలి, అచ్యుతరావు, విపిన్ చంద్ర, కృష్ణ ప్రసాద్, రమాదేవి, పాల్ రీనా, చాందిని, శ్రీరామ్, నరేష్, గాంగలక్ష్మి, నానాజీ, సుష్మ, ఆర్. రమాదేవి, ఎస్. లక్ష్మి, ఎం. మోహనరావు, కాంచన, అశోక్, ఆళ్ల సతీష్, పి. జాన్సీ, ఎన్. గోవింద్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది కె. రాంబాబు, బి. సత్యవతి, జి. శ్రీనివాసరావు, అంగన్‌వాడీ టీచర్లు సీహెచ్ లక్ష్మి, గౌరీ, రిక్కా ఈశ్వర అప్పలరాము, వలంటీర్లు ఆళ్ల సంధ్యా, ఓనుం రమణ, కొండమ్మ, హరికృష్ణ, మహేశ్వరి, పట్నా గౌరీష్, చింతపల్లి శివ, బొనెల అరుణ అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి ఎర్రప్పలనారాయణ, పడాల భానుప్రకాశ్, ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు, ఎంఈఓలు రమణమూర్తి, బాలిపల్లి చంద్రమౌళి, సుందర హరీష్, కొయ్య రాజుకమల, పోతిరెండి గోపి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఏఓ బంగారయ్య

పేదల అభ్యున్నతే ధ్యేయంగా పాలన



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విజయనగరం: పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ కోలగట్ల కృష్ణారావు అన్నారు. నగరంలోని 29వ డివిజన్ పరిధిలో మంగళవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతోందన్నారు. 29వ డివిజన్‌లో మూడు కోట్ల పైచిలుకు నిధులు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పైడితల్లి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర్ ఎస్. అచ్చిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సుజాత, గుణశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

విజయనగరం క్రైమ్: విజయనగరం రూరల్ పరిధిలోని వేణుగోపాలపురం శివారులో పేకాటాడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి 21వేల 30 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై గణేష్ మంగళవారం తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పీటీసీలో నూతన భవనం ప్రారంభం



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న పీటీసీ ప్రిన్సిపాల్ ఆనందబాబు

విజయనగరం క్రైమ్: పోలీస్ శిక్షణ కళాశాలలో కొత్తగా నిర్మించిన యూనిట్ లైబ్రరీ బిల్డింగ్, దోబీ, బార్బర్ గదులను పీటీసీ ప్రిన్సిపాల్ టి.ఆనందబాబు మంగళవారం ప్రారంభించారు. పీటీసీ సిబ్బంది శ్రమదానం, క్రైడాయ్ వైస్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రబోస్, దాతల సహకారంతో భవనాలు నిర్మించినట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పీవీ అప్పారావు, డీఎస్పీలు వీవీ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

సేవానిరతి అభినందనీయం

• డిప్యూటీ స్పీకర్ కోలగట్ల




రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: అన్ని వర్గాలకూ అండగా నిలుస్తూ వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్న స్వచ్ఛంద సంస్థలు.. భవిష్యత్‌లో మరింత మందికి చేయూత నందించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ప్రదీప్‌నగర్ వద్ద ఎస్‌డీకే క్యాటరింగ్స్ ఆధ్వర్యంలో విజయనగరం రోటరీ క్లబ్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కోలగట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంస్థ ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతమవుతుందన్నారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు, రక్తదాతలు పాల్గొన్నారు.

పుష్పాలంకరణలో పైడితల్లి

పైడితల్లి అమ్మవారు మంగళవారం పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారుతో పాటు ఆలయాన్ని వివిధ రకాల పూలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

– ఫొటోగ్రాఫర్, విజయనగరం



పైడితల్లి అమ్మవారు